B.K. YADAV FOUNDATION
ONE PERSON CAN MAKE DIFFERENCE

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
నవంబర్ 11, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## నాపై కక్ష సాధించుకోండి

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిని అడ్డుకోకండి: సీఎం రేవంత్**

**కురుమూర్తి స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి**

**రూ.110 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్, ఘాట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన**



మహబూబ్ నగర్: "ఉమ్మడి రాష్ట్రంలోనైనా, తెలంగాణలోనైనా వలసలకు మారుపేరు పాలమూరు జిల్లా. అలాంటి జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం గత పాలకుల నిర్లక్ష్యమే. తెలంగాణ వచ్చి పదేళ్లయినా వలసలు కొనసాగుతున్నాయి. పాలమూరు జిల్లా బిడ్డగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే నన్ను చరిత్ర క్షమించదు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసి పాడి పంటలతో విలసిల్లేలా మా ప్రభుత్వ నిర్ణయాలుంటాయి.."అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆదివారం ఆయన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహలతో కలసి మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపురంలో కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. అక్కడ రూ.110 కోట్ల వ్యయంతో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్, ఘాట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడారు. నారాయణపేట- మక్తల్ - కొడంగల్ ప్రాజెక్ట్ పూర్తి చేసి త్వరలోనే ఆయా నియోజకవర్గాలకు కృష్ణా జలాలు పారిస్తామని

(మిగతా 2వ పేజీలో)

## బీసీలకు కాంగ్రెస్ ఒక్క హామీనీ నెరవేర్చలే

**42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే**

**స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**

**కులగణనను స్వాగతిస్తున్నాం**

**సర్వేకొచ్చేవారిని హామీలపై నిలదీయాలి**

**కాంగ్రెస్ ఏడాది వైఫల్యాలపై వారోత్సవాలు**

**పొంగులేటిది బాంబుల మంత్రిత్వశాఖ: కేటీఆర్**



హైదరాబాద్, నవంబరు 10 : బీసీలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఏడాది కిందట కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఓట్ల కోసం దొంగ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఒక్క బీసీ డిక్లరేషన్ హామీ అయినా అమలు చేసిందా? అని ప్రశ్నించారు. ఆదివారం హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కులగణన పూర్తయిన తరువాత, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తాము కులగణనను సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని చెప్పారు. 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ఇంటింటి సర్వేకు వచ్చే అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీయాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రైతులకు పంటపై బోనస్ రూ.500లు ఇస్తున్నామని రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఏ ఒక్క రైతుకైనా రూ.500ల బోనస్ ప్రభుత్వం ఇచ్చినట్లు నిరూపిస్తే తాము రాజీనామాలకు సిద్ధమని సవాల్ చేశారు. ఒక్క బీసీకైనా వడ్డీ లేని రూ.10లక్షల రుణం ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఐదేళ్లలో బీసీల సంక్షేమం కోసం ఏటా రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. తొలి ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.8వేల కోట్లే ప్రకటించిందని, అవికూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని విమర్శించారు. సర్పంచులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని ఆందోళన చేస్తుంటే దుర్మార్గంగా అరెస్టులు చేయటం ఏమిటని ప్రశ్నించారు. బీసీ వెల్ఫేర్‌తో పాటు ఎంబీసీలకు మరో మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, తన క్యాబినెట్‌లో 18మంది మంత్రులను

(మిగతా 2వ పేజీలో)

## కమీషన్ల కోసం రైతుల బలి



ధాన్యం సేకరణలో సర్కారు నిర్లక్ష్యం..

బోనస్ ఎగ్గొట్టేందుకు కొనుగోలు ఆలస్యం: సంజయ్

## గల్ఫ్ బాధితులకు లోకేశ్ అండ

కష్టాల్లో ఉన్నవారికి ఆపన్నహస్తం

ఏజెంట్ల చేతిలో మోసపోయిన 20 మంది తెలుగువారికి విముక్తి

స్వస్థలాలకు వచ్చేందుకు సాయం



## కర్ణాటకలో ముగ్గురు మంత్రులకు కాంగ్రెస్ నోటీసులు!





## సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నేడు బాధ్యతలు

ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం

51వ సీజేఐగా జస్టిస్ ఖన్నా నేడు బాధ్యతల స్వీకరణ

## అధికారులను బెదిరిస్తే సుమోటో కేసులు

వారిపై ఈగ వాలినా బెదిరించిన వారే బాధ్యులు

**ఐపీఎస్‌లు లక్ష్యంగా గత ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తప్పు.. సుమోటోగా చర్యలు**

**ఏ ఆడబిడ్డకు ఇబ్బంది కలిగినా ఊరుకోను.. నేరగాళ్లకు కులమతాలు ఉండవు**

**సింగపూర్ తరహా శిక్షలు అమలు చేయాలి.. గతంలో సీఎం పర్యటనల పేరిట చెట్లు నరికారు**

**అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్ హెచ్చరిక**



అమరావతి, నవంబరు 10 : విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులను బెదిరిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారులకు ఇంకోసా రి హెచ్చరికలు వంటివి చేస్తే సుమోటోగా చర్యలు తీసుకుని, కేసులు పెడతామన్నారు. అధికారులపై ఈగ వాలినా, చిన్న గీత పడినా బెదిరింపులకు దిగిన వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రిటైర్ అయినా, సప్త సముద్రాలు దాటినా ఐపీఎస్ అధికారులే లక్ష్యంగా గత ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలను

(మిగతా 2వ పేజీలో)



## రాజ్యాంగం రెడ్‌బుక్‌ని నక్సలిజంతో పోల్చుతారా?

2017లో ప్రధాని అదే రెడ్‌బుక్‌ను అప్పటి రాష్ట్రపతికి ఇవ్వలేదా: ఖర్గే

# విశిష్ట సేవా భూషణ్ బద్దం ధనుంజయ్‌గౌడ్‌కు ఘన సన్మానం

**తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో**

**తెలుగు సాహిత్య కళాపీఠం 14వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలో**





భాగ్యనగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్‌సాగర్) : రవీంద్ర భారతి సభ సమావేశం మందిరంలో 14 వ తెలుగు సాహిత్య కళా పీఠం ఆవిర్భావ దినోత్సవ ప్రతిభ పురస్కారాల ప్రధానం కవి, పండిత విశిష్టత ప్రతిభా పురస్కారంలో పాల్గొన్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశిష్ట సేవా భూషణ్ బద్దం ధనుంజయ్ గౌడ్ కు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఐపీఎస్ కే.వి రమణ చారి, గౌరవ సలహాదారులు పత్తిపాక మోహన్ ,సిరిమల్ల వెంకటనారాయణ, అంతర్జాతీయ ప్రముఖ జర్నలిస్టుడాక్టర్ దాసి సాంబయ్య, చిక్క రామదాసు, డాక్టర్ ,ఈటెల సామన్న, కాపర్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతి కులాలంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత చులకన?

**సర్వే ఫారంలో కాలం నంబర్ 45లో**

**సంచారజాతి కులమా...? అనే ప్రశ్న ఎందుకు తొలిగించారు?:**

**తెలంగాణ రాష్ట్ర 13 సంచార జాతుల సంఘం అధ్యక్షులు**

**బైలు కమ్మర మోహన్ చవాన్**



శంకర్‌పల్లి: నవంబర్ 10: (వార్త మిర్రర్): సంచార జాతి కులాలంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత చులకన అని తెలంగాణ రాష్ట్ర 13 సంచార జాతుల సంఘం అధ్యక్షులు బైలు కమ్మర మోహన్ చవాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. ఈ సర్వేలో మహిళనే గృహ యజమానిగా గౌరవిస్తూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల, రాజకీయాలకు సంబంధించిన వివిధ అంశాల్లో సమాచారాన్ని సేకరించనున్నారు. సంతోషకరమైన విషయం కానీ ఈ సర్వే ద్వారా సంచార జాతి కులాలకు అన్యాయం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ స్థితిగతులపై సమగ్ర సమాచారాన్ని సేకరించి, భవిష్యత్తు సంక్షేమ పథకాల రూపకల్పనలో ఉపయోపడే విధంగా ఉపయోగించుకోనున్నారు. అవసరమైన సమాచారం ఇవ్వాలని సర్వే సమయంలో ఆధార్ కార్డులు, భూమి వివరాలకు ధరణి పాస్ పుస్తకాలు, బ్యాంక్ ఖాతా దగ్గర ఉంచుకోవాలని ఈ సర్వే చాలా కీలకమని, ప్రతి కుటుంబం అందుబాటులో ఉండి సంబంధిత సమాచారాన్ని ఇవ్వాలని సర్వేకు వచ్చే వారికీ సహకరించాలని ప్రభుత్వం ప్రజలను కోరుతుంది. ఈ సర్వే ప్రజల అన్ని ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని పాలకులు, అధికారులు అందరు గంటాపదంగా ప్రచారం చేస్తూ ఉపన్యాసాలు ఇస్తున్నారు. కానీ ఈ రాష్ట్రములో ఉన్న సంచార జాతి కులాలు అంటే ఎందుకు ఇంత చులకనభావం చెప్పాలి ఈ ప్రభుత్వం. నిన్నటి వరకు సర్వే పారంలో కాలం నెంబర్ 45 లో సంచార జాతికి చెందిన వారా అని ప్రశ్న ఉంది అది నేడు 10/10/2024 రోజు తొలిగించబడింది ఎందుకు...? సంచార జాతి కులాల గూర్చి ఆ కులాలు వివరాలు ఇవ్వవద్దా..? సామాజిక అంశంలో SC, ST BC అని ఉంది, మరియు కులం పేరు ఉంది. అందులో సంచార జాతి కులం ఎవరో ఎలా తెలుస్తుంది.

అందుకే కాలం 45 ప్రశ్న ఉండాలి.

ఇది జాతీయ స్థాయిలో రేపు కేంద్ర ప్రభుత్వం సంచార కులాల లిస్టు అడిగితె క్లియర్ గా చెప్పడానికి ఈ కాలం నెంబర్ 45 లో నమోదు చేసిన కులాల లిస్టు ఇవ్వవచ్చు. కానీ ఆ కాలం ప్రస్తుతం తిలిగించడం జరిగింది. ఇది ఏ ఉద్దేశంతో చేశారు. ప్రస్తుతం ప్రభుత్వమునకు గాని, ప్రభుత్వ అధికారులుకు గాని ఈ సంచార జాతి కులాల గూర్చి ఇప్పటి వరకు 99% మందికి తెలియదు. అవి ఏ కులాలో ఒక సారి పరిశీలించండి. సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా ఇంకా అన్ని రంగాల్లో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల (ఎస్సీ, ఎస్టీ) కులాల కంటే ఈ సమాజంలో అతిగా వెనుకబడిన కులాలలో అద్వాన్న స్థితిలో బిసి ఏ గ్రూప్ ఉన్న నిరుపేద సంచార జాతి కులాలు తెలంగాణ రాష్ట్రములో ఉన్న సంచార జాతి కులాలు -52, ఎంబిసి కార్పొరేషన్ లోని కులాలు -35. అవి బాలసంతు, బహురూపి, బుడబుక్కల, దాసరి, దొమ్మర, గంగిరెద్దులవాళ్ళు, జంగం జోగి, మొండివాళ్ళు, మొండిపట్ట, మొండిబండ, వంశరాజ్, పాముల, పార్థి, నక్కల, ప%శీ%బాల, పెద్దమ్మల్లోళ్లు, వీరభద్రయ, గుడాల, కంజెరబట్ట, రెడ్డిక, నేక్కార్, పరికిముగ్గుల, యాట, చోపేమారి, కైకడి, జోషినందివాళ, మందుల, కూనపులి, పట్ర, పాలఏకరి, రాజన్నల, గోత్రాల, బుక్కఅయ్యవారు, కశికాపాడి, సిద్ధుల 2020 లో కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం %దీజ ా% లో చేర్చిన సంచార జాతి కులాలు -13. అవి పరంవారు, ఆద్దమువారు, బాగోతుల, బైలు కమ్మర /గిసాడి /గడియ లోహర్, ఏనుటి, గంజికూటివారు గౌడజేట్టి, కాకిపడగల, మాసాయ్యలు, ఓడ్, శ్రీశత్రియరామజోగి, తేరాచీరాల, తోలుబొమ్మలాటవారు. ఫెడరేషన్స్ ఉన్న కులాలు -4 అవి వడ్డెర, పూసల, మేదరి, బోయ, బీసీ-ఈ గ్రూప్ లో ఉన్న పేద ముస్లిం కులాలు అచ్చుకట్లవాండ్లు, సింగలి, సింగంవాళ్లు, అచ్చుపనివాళ్లు అత్తరు సాయిబులు, అత్తరోళ్లు దోభీ ముస్లిం, ముస్లిమ్ రజకులు ఫకీరు, ఫకీరు బుడ్‌బుడ్కి, గంటా ఫకీర్లు, దర్వేష్ ఫకీర్ గారడీ సాయిబులు, పాముల వాళ్లు, కనికట్టు వాళ్లు గోసంగి ముస్లిమ్, పకీరు సాయిబులు ఎలుగుబంటు వాళ్లు, ముసల్మాన్ కీలుగుర్రల వాళ్లు హజమ్, నాయి ముస్లిమ్, నవీద్ లబ్బి, లబ్బాయి, లబ్బన్, లబ్బ పకీరియా, బోరెవాలె, డేరా ఫకీర్లు, బొంతే వాలే, ఖురేషి,ఖసబ్, మరాఠి ఖసబ్, ముస్లిం కటిక. షైక్, షేక్. సిద్ధి, యాబ, హబ్షి, జసి తురక కాశ, జింకసాయిబులు, చక్కిటకానెవాలె (రోళ్లకు కక్కు కొట్టేవారు), పట్టర్ పోడులు, బిసి గ్రూప్ లో ఉన్న కులాలు దాదాపు 52 సంచార జాతి కులాలు ఉన్నాయి, అలాగే బీసీ ఈ గ్రూప్ లో 14 సంచార ముస్లిం కులాలు ఉన్నాయి. ఇవి డైరక్ట్ గా ఈ సర్వే ద్వారా ప్రభుత్వానికి సర్వే పారంలోని కాలం నెంబర్ 45 ద్వారా తెలుస్తుంది. కానీ ఇప్పుడు

ఆ కాలం సర్వే పారం నుండి తొలిగించి సంచార జాతి కులాల ఉనికిని కనుమరుగు చేస్తున్నారు. ఈ విషయం ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు గమనించగలరని సంచార జాతి కులాల నాయకులు, ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# రైతుబంధు రైతుబీమాను వెంటనే అమలు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య డిమాండ్**



పీ. ఏ.పల్లి నవంబర్ 10 వార్త మిర్రర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు పీ.ఏ.పల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల 8వ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి కింద ఇస్తున్న రైతుబంధు పథకాన్ని అమలు చేస్తూ మరణించిన రైతులందరికీ ఉచిత బీమా సౌకర్యం గత ప్రభుత్వం ఆదుకునే వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో ఘోర వైఫల్యం చెందారని విమర్శించారు అటు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల జరిగి సంవత్సరం కావస్తున్న నేటికీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నిత్యాసరోస్తుల ధరలు పెంచి ప్రజల పైన ఆర్థిక భారాలు మోపారని వాటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా నేడు పండించిన పంటకు కొనుగోలు చేయడంలో రైతు నాదుకోవడంలో నిర్లక్ష్యం తగదని అతివృష్టి అనావృష్టితో రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని వర్షంలో నష్టపోయిన పంటతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఉన్న పండించిన పంటను సకాలంలో ప్రభుత్వం కొనుగోలు చేస్తే కొన్ని బాధలు తీరుతాయని ఆశించిన రైతాంగం విషయములో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని అన్నారు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు ప్రపంచ మార్కెట్లో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పడిపోయినా భారత దేశంలో వాటిని తగ్గించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో సాగు తాగునీరు అందించడంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం అవుతున్న పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల్ని ప్రణాళిక బద్ధంగా బడ్జెట్లో నిధులు కేటాయించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని లేనిచో ప్రజలతో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. మాసవ అనంతరం 13 మందితో మండల కమిటీ మండల నూతన కార్యదర్శిగా కావలి కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో కావలి కృష్ణయ్య,లక్ష్మమ్మ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, పార్టీ మండల కార్యదర్శి పెరిక విజయ్ కుమార్,చందు నాయక్,సత్యనారాయణచారి, రామకృష్ణ, ధర్మాపురం దేవయ్య బుర్రి విజయ కంబాలపల్లి చిరంజీవి కంబాల పల్లి కవిత మోతిలాల్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





# హిందూ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంబరాల్లో లార్డ్స్ విద్యార్థులు

బాలాపూర్, వార్త మిర్రర్ : నాంపల్లి లోని వనిత మహావిద్యాలయం ఆవరణలో జరిగిన హిందూ ఆధ్యాత్మిక, సనాతన,సంస్కృతి సంప్రదాయం... విలువలు.... పై జరిగిన కార్యక్రమంలో లార్డ్స్ విద్యార్థులు కోలాహలం చేశారు..రంగారెడ్డి జిల్లా ట్రస్మా అధ్యక్షులు, లార్డ్స్ విద్యా సంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమం లో లార్డ్స్ విద్యార్థుల ప్రదర్శన విశేషం గా ఆకట్టుకుంది...ఈ సందర్భంగా జరిగిన "పరమవీర వందనం " లో లార్డ్స్ విద్యార్థులు ప్రదర్శన దేశభక్తి ని ప్రేరేపించి,ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ " భారతీయఆధ్యాత్మిక, సనాతన ధర్మాలతో పాటు దేశభక్తి విలువలను నేటి విద్యార్థులకి తెలియజేసి, వారికి భారతీయ దేశభక్తి, దాని విలువలను నేర్పడం తమ ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. లార్డ్స్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ప్రిన్సిపాళ్లు రామిడి సంతోష్,బానూరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.



# సూధం శేఖర్ సాగర్- నిర్మల కూతురు శ్రావ్యశ్రీ - సాయి ప్రకాష్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న వార్తమిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, మిత్రబృందం

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : వనస్థలిపురం పిస్తా హౌస్ బాంక్విట్ హాల్ లో ప్రముఖ సాగర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అధినేత, ఎల్బీనగర్ సగర సంఘం నాయకులు, ద్వారకా నగర్ సాయిబాబా టెంపుల్ ధర్మకర్త సూధం శేఖర్ సాగర్-నిర్మల దంపతుల కూతురు శ్రావ్య శ్రీ-సాయి ప్రకాష్ సాగర్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న వార్త మిర్రర్ జిల్లా స్టాప్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, ఏలే భాస్కర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, అక్కనపల్లి వీరయ్య, రమేష్ చారి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



# గౌరీనగర్‌లో ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాప్ నీ ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు

విశాఖపట్నం వార్త మిర్రర్ : గౌరీ నగర్ ప్రాంతంలో ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టాప్ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు, నేటితో పల్లా శ్రీనివాసరావు ప్రమయంతో బస్టాప్ కష్టాలు తీరాయిని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీను ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఈ రోజు గౌరీ నగర్ బస్ స్టాప్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరీ నగర్ బస్ స్టాప్ కోసం తులసి వాళ్ళ నాన్నగారు ఎంతగానో కృషి చేశారని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేవి ఈ కార్యక్రమం చేసిన నా వంతు సహకారం అలాగే పార్టీ తరపున తప్పకుండా ముందుండి నడిపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రేపటి నుంచి అనకాపల్లి వెళ్లే బస్సులు అన్నీ కూడా గౌరీ నగర్ బస్ స్టాప్ లో బస్సులు ఆగి వెళ్లాలని ఆర్టీసీ వారికి జారీ చేశారు. 111 గౌరీ నగర్ టు విజయనగరం ప్రతి పది నిమిషాలకు ఒకసారి అందుబాటులో ఉంటదని, అలాగే అనకాపల్లి వెళ్లే బస్సులు ప్రతీది కూడా ఎక్స్ప్రెస్లతో సహా అన్ని బస్సులు ఇక్కడ ఆపుతాయని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఆర్టిసి నిర్వాకులు కూడా పాల్గొని,వాళ్ళ పూర్తి సహకారం గౌరీ నగర్ బస్ స్టాప్ కి అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరీ నగర్ ప్రెసిడెంట్ చదర నర్సింగరావు , ఏపీ మీసేవ జనరల్ సెక్రెటరీ చదరం తులసిరామ్. మాట్లాడుతూ గౌరీ నగర్ కి మొట్టమొదట ఊరు పేరు స్థాపించి, ఎన్నో కష్టాలు బస్ కోసం ఇబ్బందులు పడ్డామని ఇలాంటి కష్టం ఇంకా ఎవరు పడకూడదని ఆయన అన్నారు. బస్సు ఎక్కాలంటే ఇటు రెండు కిలోమీటర్లు అనప్పుడు వెళ్ళాలి లేదా ఎటువంటి కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుంది, దాంతోపాటు రోడ్డుంతా కూడా లారీ పార్కింగ్ పెట్టడంతో మహిళలకు ఉద్యోగులకు పిల్లలకి తీవ్ర ఇబ్బందికరంగా ఉండటంతో ఇక్కడ బస్టాప్ తేవాలని సంకల్పించుకొని, కాలనీ ప్రజలతో కార్పొరేటర్ తో నాయకులతో అన్ని విధాలుగా ప్రయత్నించి నేడు రాష్ట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దీన్ని అమలు చేయడం చాలా ఆనందకరంగా ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 87 వార్డ్ కార్పొరేటర్ బొండ జగన్, గౌరీనగర్ కాలనీ వెల్ఫేర్అసోసియేషన్ సభ్యులు, చంద్ర నరసింహారావు ,సోమనాథం, సన్నిబాబు, నరసింహ , గోవింద, రాజు, తదితరులు పాల్గొన్నారు, అలాగే చుట్టుపక్కన ఉన్నటువంటి సాయి బాలాజీ నగర్ నుండి PSN రాజు , ఉప్పారా సాగర కాలనీ నుండి లోవా రాజు , అశోక్ నగర్ నుండి సూదులుగుంట రామారావు , శివ సాయి నగర్ నుండి అమిటీ పారడైస్ సభ్యులు, ఇలా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకి ఘన స్వాగతం పలికి ఆయనకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,వార్డు జనసేన నాయకులు కదా శీను , విజయ్, కనకరాజు , సెక్రటరీ వేగంటే శ్రీనివాసరావు , కేంద్ర గౌరీ సేవా సంఘం బొద్దెధ తాతారావు , కూర్మన్నపాలెం గౌరీ సేవా సంఘం ప్రెసిడెంట్ పివి రమణ , BMS నాయకులు మల్ల జగదీష్ , టిడిపి యూత్ ప్రెసిడెంట్ చందు రమేష్ ,పల్లా శ్రీనివాస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ గా అడ్వకేట్ శర్మ నియామకం

కల్వకుర్తి,నవంబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణంలో అడ్వకేట్ శర్మ ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహం నిర్మాణ కమిటీ కన్వీనర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతదేశంలో ప్రజల పాటగా, ప్రజల పక్షం నిలబడి తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసం పాటలు పాడిన వ్యక్తి ఉద్యమాల పోరాట పాట మన నుండి దూరమైన వారి పాట మాత్రం ప్రజల గుండెలో నిలబడి పోయింది వారి ఆశాయాలు ఆలోచనలు ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది.మన కల్వకుర్తి ప్రాంతంలో గద్దరన్న పాటతో చైతన్యవంతమైన వాళ్ళం మన కల్వకుర్తి పట్టణంలో గద్దర్ అన్న విగ్రహ నిర్మాణ%శీ% చేసుకోవడం కోసం ఆదివారం రోజు లక్ష్మణ శర్మ ఇంటి వద్ద కమిటీ సభ్యులు సామాలోచనతో విగ్రహ నిర్మాణం ఏర్పాటు చేసుకుందామని కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ సదానంద గౌడు,ళాకారుడు బొజ్జన్న. జక్కగోపాల్, బిక్షపతి,నర్సింహులు.సంజీవ్,శేఖర్,జగన్,శ్రీకాంత్,మిడ్జిల్ శంకర్,రజిత,బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు గోపాల్ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు శేఖర్ తదితర ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

## 2025 నాటికీ 87శాతం భారతీయులకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం



కల్వకుర్తి నవంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:-భారతీయ మార్కెట్లో అమ్ముతున్న పాలు దాదాపు గా కల్తీ పాలు అని తేలింది. భారతదేశం లో విక్రయించే పాలలో 68.7శాతం కల్తీ జరుగుతుంది.వీటిని వాడటం వలన డబ్ల్యూ.హెచ్.ఓ 2025 నాటికీ 87 శాతం మంది క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని చెప్పింది.ఈ కల్తీ పాలను నియంత్రించకపోతే భారతదేశం క్యాన్సర్ బారిన పడటం కాయంకేవలం సిటీ లలోనే కాదు.ప్రతి పల్లెటూరులో ఈ కల్తీ పాల వ్యాపారం చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. యూరియా ,పెట్రోలియ్మ్ ప్రోడక్ట్ లతో తయారు చేస్తున్నారు. వారి పని అక్రమ సంపాదించడమే తనిఖీ చేసిన అధికారులకు కొంత సొమ్ము ముట్ట చెప్పడంతో అధికారులు మౌనం వహిస్తున్నారు. అధికారులె కాదు, సామాన్యులు కూడా వీటిని అరికట్టాల్సిన బాధ్యత అందరి పై ఉంది.అసలు ఎన్ని పాలిచ్చే గేదెలు,ఆవులు ఉన్నాయి. ఎన్ని పాలు ఉత్పత్తి అవుతున్నాయి.ఇన్ని పాలు ఎలా వస్తున్నాయి.అనేది ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాకు గోదావరి జిల్లాలే శాశ్వత పరిష్కారం

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలే శాశ్వత పరిష్కారం అని అన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మూసి పునర్జీవనంలో భాగంగా మురుగు నీటి శుద్ధికరణ చేయడంతో పాటు బస్వాపురం ప్రాజెక్టు కాలువ ద్వారా మూసిలోకి గోదావరి జిల్లాలో తరలించడమే శాశ్వత పరిష్కారమని అన్నారు. మల్లన్న సాగర్ నుంచి హిమైత్ నగర్, గండిపేట్ చెరువులోకి నీరు తరలించి తద్వారా మూసి కాలువలోకి పంపించాలని ప్రభుత్వం భావిస్తుందని అన్నారు కానీ అది శాశ్వత పరిష్కారం కాదని పేర్కొన్నారు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ ప్రాంత ప్రజల తాగునీటి కోసం గోదావరి జలాలను తీసుకురావడమే పరిష్కారం అన్నారు బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయాలని అందుకు సంబంధించిన నిధులు కేటాయించి పూర్తి చేయాలని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం మూసి పునర్జీవనంలో పనులు కమిషన్ల కోసము ప్రజల బాగు కోసమా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని తెలిపారు

## ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి
## జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేద్దాం

### ఆహ్వాన సంఘం అధ్యక్ష కార్యదర్శులు బచనగోని గాలయ్య- పల్లె శేఖర్ రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి భువనగిరి జిల్లాలోని సంఘటిత, ఆ సంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తున్న ఈ నేపథ్యంలో జిల్లాలోని కార్మిక నాయకులకు, కార్యకర్తలకు కార్మిక చట్టాలతో పాటు హక్కులు, బాధ్యతలపై రాజకీయ చైతన్యం పెంచడానికి 12- 11 -2024 మంగళవారం జయశ్రీ గార్డెన్స్ చౌటుప్పల్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు ఆహ్వాన సంఘం అధ్యక్షులు బచనగొని గాలయ్య, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల భారీ లో టీజేఎస్ అభ్యర్థిగా పన్నాల గోపాల్ రెడ్డి



మిర్యాలగూడ ,నవంబర్ 10:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మార్చ్ 2025 లో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ జన సమితి అభ్యర్థి పి ,గోపాల్ రెడ్డి ఎన్నికలలో పాల్గొంటున్నారు. ఆదివారం నల్గొండ లో జరిగిన రాష్ట్ర పార్టీ గ్రామీణ సమావేశంలో పార్టీ ఏకగ్రీవ తీర్మానం చేసి అభ్యర్థిని ప్రకటించారు రాష్ట్ర అధ్యక్షుడు ,శాసనమండలి సభ్యులు, ప్రొఫెసర్ కోదండరా మాట్లాడుతూ పొన్నాల గోపాల్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో ఏపీటీఎఫ్ సభ్యులుగా కొనసాగి మూడు జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలపై, ఉద్యమిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని, విద్యార్థి దశ నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన అనేక పోరాటాలు పాల్గొన్న వారని అన్నారు. త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో టీజేఎస్ అభ్యర్థిగా గోపాల్ రెడ్డి పోటీలో ఉంటారని తెలియజేశారు.



## విదేశ%శీ%లో మరణించిన పాలకుర్తి అశోక్ కుటుంబానికి చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లింగాపూర్ గ్రామంలో పాలకుర్తి అశోక్ విదేశంలో గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ అశోక్ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయం అందించారు. అనంతరం రాయికల్ మండలం అయోధ్య గ్రామంలో పాకాల శ్రీనివాస్ కుమారుడు శ్రీ వర్ధన్ దురదృష్టవశాత్తు గోదావరిలో పడి చనిపోగా వారి కుటుంబ సభ్యులను రాయికల్ మండల గౌడ సంఘం నాయకులు బొంగోని భూమాగౌడ్ కైరి ముత్తయ్య గౌడ్, పాలకుర్తి రవి గౌడ్, బత్తిని వెంకన్న గౌడ్, కొత్తకొండ లింగం గౌడ్ ల తో కలిసి పాకాల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జేశారు.

# 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు గెజిటెడ్ హొదా కల్పించాలి

### ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10 భాషాపండితుల పై 2005 లో ఆనాటి ప్రభుత్వం తీసుకవచ్చిన 1/2005 ఆక్ట్ ను రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి స్కూల్ అసిస్టెంట్ హొదా ను వర్తింపజేషి నోషనల్ గా నైనా సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ కోరారు. ఆదివారం హైదరాబాద్ రాష్ట్ర అధ్యక్షులు యం.డి. అబ్దుల్లా అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24 సంవత్సరా సర్వీసు చేసుకున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులందరికి గెజిటెడ్ హొదా కల్పించాలని దీని ద్వారా ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని అన్నారు. పదోన్నతులు రాకుండా మిగిలిపోయిన భాషాపండితులందరికి పదోన్నతులు కల్పించాలని అన్నారు. 1927 ఏర్పడిన రాష్ట్రంలోనే అత్యంత సీనియన్ ఉపాధ్యాయ సంఘమైన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు కు ప్రభుత్వ గుర్తింపు హొదా కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశ పెట్టాలని అన్నారు. ప్రాథమిక పాఠశాల ల్లోశతెలుగు హిందీ పండితులను




నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కృష్ణ, రాష్ట్ర సహాధ్యక్షులు బిక్షపతి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఘనపురం దేవేందర్, జగిత్యాల జిల్లా నుండి రాష్ట్ర శాఖలో ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు కటుకం నరేందర్, రాష్ట్ర బాధ్యులు చంద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

### -ప్రగతి హై స్కూల్ ప్రిన్సిపాల్ బాలె శేఖర్.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ ..పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని, బాలల వ్యక్తిత్వ వికాసం, బుద్ధి, మానసిక శక్తుల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు కీలకమైన పాత్ర పోషించాలని ఆయన చెప్పారు. మంచి నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, సమాజంలో ఉన్నత స్థానంలో నిలిచే గుణాలు పిల్లలకు బోధించడంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకం అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపడం, వారికి సహాయం చేయడం, వారి అభిరుచులకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా పిల్లలు సక్రమంగా ఎదిగే అవకాశాలు ఉంటాయనీ, పిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని, ప్రతిరోజు పాఠశాల కు వచ్చేలా చూడాలని, ఏ రోజు పని ఆరోజు ఇంట్లో పూర్తి చేస్తున్నారా గమనించాలని, పిల్లల కటింగ్ విషయంలో, యూనిఫాం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలకి ఎట్టి పరిస్థితుల్లో బైక్ ఇవ్వకూడదని, పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారో గమనించాలని, టీవీకి బానిస కాకుండా చూడాలని, తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, పోషకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణన సర్వేలో గౌడ్స్
## బీసీ ( బి)గా సర్వే ఏజెంట్లకు తెలియజేయాలి

### కౌండిన్య గౌడ్స్ లకు విజ్ఞప్తి: బద్దం ధనుంజయ్ గౌడ్



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)


రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కులగణన సర్వేలో తెలంగాణలో గౌడ్స్ వివిధ యాసలతో పేర్లతో పిలవబడే గౌడ, ఈడిగ, గౌడ జెట్టి, శెట్టి బలిజ, శ్రీశైన , యాత, గవల్ల, గౌండ్ల, అని పిలవబడుతున్న వారందరూ సర్వేలో కులం అంటే గౌడ్ బీసీ ( బి) అని చెబితే మన జనాభా ఎంతో అర్థమవుతుందని తెలిపారు తాత్కాలిక ప్రయోజనాల కోసం ఆలోచిస్తే... శాశ్వత అవకాశాలు, అధికారాలకు గౌడ జాతి దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు ప్రతి ఒక్కరూ కల్లు గీత వృత్తి చేసిన చేయకపోయినా అందరూ గౌడ్ బీసీ బి అని కులగణన సర్వే ఏజెంట్లకు తెలియజేయాలని అన్నారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

## భారతీయ జనతా పార్టీ కుల గణనకు వ్యతిరేకం కాదు
## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్రకార్యదర్శి జక్కలి రాజు యాదవ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ నగర్)

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన, కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ కులగణ నకు కుటుంబ సర్వేకు వ్యతిరేకం కాదని, కానీ మీరు కుటుంబ సర్వే పేరిట సేకరిస్తున్న వివరాలపైనే మాకు అనుమానాలు ఉన్నాయన్నారు. వారు ఈ ప్రక్రియ ఎందుకు చేస్తున్నారో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం ఏ మాత్రం అవగాహనతో జవాబు చెప్పడం లేదని రాష్ట్రం లో కులగణన చేసి దేశానికి రోల్ మోడల్గా నిలుస్తామని మీ పార్టీ పార్లమెంటు నాయకుడు రాహుల్ గాంధీతో చెప్పించారు. కానీ మీరు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు ప్రకటించిన పథకాలు ఏవైనా అమలుకు ప్రయత్నం చేశారా, మీరు కుల గణన పేరిట రాష్ట్రంలో అవసరం లేని అనేక ప్రశ్నల రూపంలో కుటుంబం లో అవసరముంటే తప్ప ఎవరికి తెలియపరచని అనేక రహస్య విషయాలను కూడా మీరు తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కుల విషయా లు తప్ప వేరే విషయాలు చాలా తెలుసుకుంటున్న ప్రభుత్వం ఏ విధంగా వారికి లాభం చేయాలను కుంటున్నారో వివరంగా తెలియజేయాలన్నారు. ఈ కులగణన, కుటుంబ సర్వే పేరిట ప్రజల్ని తికమక పెట్టి ఎగవేయడానికి మాత్రమే, ప్రజల నుంచి సేకరించిన వివరాల ద్వారా తిరిగి ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరుస్తారో వివరించాల్సిన అవసరముంది. బీఆర్ఎస్ ప్రభుత్వం లాగానే మీరు కూడా రాష్ట్ర ప్రజలని వంచించడానికి చేస్తున్న నాటకం, కులగణన చేసుకుం టూనే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుకుంటున్నారు.



## సమగ్ర సర్వే ప్రారంభం.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి నవంబర్10:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి, సర్వే సూపర్వైజర్ ఎస్ కె మోబిన్ సమక్షంలో గ్రామంలోని వాడవాడలో ఇంటింటికీ వెళ్లి ఆ ఇంటి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించారు. ఈ యొక్క సర్వే ఇంకా 9 రోజులు వరకు కొనసాగుతుందని సర్వే సూపర్వైజర్ ఎస్.కె మొబీన్ తెలిపారు. ఇంటి యజమానులు ఏ ఒక్కరైనాఇంటి వద్ద ఉండి అవసరమైన ఆధర్ పత్రాలు, ధరణి పాస్ బుక్కులు, ఇతర పాత్రలు అందుబాటులో ఉంచుకొని సర్వే సిబ్బందికి సహకరించగలరని గ్రామ కార్యదర్శి ఇషాక్ కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇషాక్,వేణుగోపాల్, చంద్రశేఖర్,రాజశేఖర్, రాజేంద్రప్రసాద్,వినోద్, గజేందర్,నరేంద్ర,రేణుక, తదితరులు పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు అండగా ఉంటా.

### - టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే.. జైపాల్ యాదవ్

కల్వకుర్తి,నవంబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన సాయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణమే రూ”5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.వారి వెంట బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,కార్మిక నాయకులు సూర్య ప్రకాష్ రావు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య,మాజీ సర్పంచులు దేశం వెంకట్ రెడ్డి,వట్టెపు కృష్ణయ్య,మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడు కంకల శ్రీశైలం,మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి, డొక్కాలింగం, నరేష్ గౌడ్,యువనాయకులు నిజాముద్దీన్,యూత్ వింగ్ మండల అధ్యక్షుడు కిషోర్,గణేష్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అండగా ఉంటా.

### - బిజెపి నాయకుడు..పులగురుల కృష్ణారెడ్డి



కల్వకుర్తి.నవంబర్ 10 వార్త మిర్రర్ ప్రతినిధి:- మరోసారి మానవత్వాన్ని చాటుకున్న కృష్ణారెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలంలోని కురుమిద్ద గ్రామంలో కే ఎల్ ఐ ద్వారా రైతులు పంట పొలాలకు నీరు అందించేందుకు పైప్లైన్ ఏర్పాటు చేసుకునే క్రమంలో రోడ్డుని త్రవ్వి పైప్ లైన్ వేసుకున్నారు.రోడ్డు తవ్విన క్రమంలో పైప్ లైన్ తీసుకున్నవారు రోడ్డుపై గుంతలను సిసి వేసి పూడ్చకపోవడంతో పెద్ద గుంతలుగా ఏర్పడి వాహనదారులు ,ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.దీనికి తోడు ప్రధాన రోడ్డు వర్షానికి గుంతలు పడడం వల్ల వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకులు పులగురుల కృష్ణారెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి మానవత్వం చాటుకొని రూ”10,000 రూపాయల సొంత ఖర్చుతో గుంతల్లో మట్టి పోయించి గుంతలు పూడిచినట్లు ఆయన తెలిపారు.చాలా రోజులుగా గుంతల మయంగా ఉన్న మార్చాలా,కురుమిద్ద రోడ్డు గ్రామ సమీపంలో బస్టాండ్ లో గల గుంతలు పూడ్చినట్లు కృష్ణారెడ్డి తెలిపారు.బిజెపి నాయకులు పులకుర్ల కృష్ణారెడ్డి సమస్యపై స్పందించి వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టడంతో వాహనదారులు,ప్రయాణికులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు సైదులు గౌడ్,బాలరాజు గౌడ్, వేమారెడ్డి,చిన్న, పాల్గొన్నారు.

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డిని
## సన్మానించిన టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 10.. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ గా నూతనంగా నియమియాకమైన ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డిని తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరమ్ (టీడీఎస్ఎఫ్ )వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అతికొద్ది రోజుల్లో విద్యా విధానం పైన తప్పకుండా మార్పులు చేర్పులు చేస్తామని,అలాగే ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్డీ నోటిఫికేషన్ ను పాత పద్ధతినీ పాటిస్తామని హామీ ఇస్తూ, అన్ని యూనివర్సిటీలలో ముఖ్యంగా ఓయూ లో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులపైన వెంటనే చర్యలు తీసుకొని దృష్టి సారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



## ధర్మజాగరణ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో రథయాత్ర ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10

ధర్మజాగరణ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం సనాతన ధర్మం కోసం రథయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ నాథ ఆలయం నుండి రథంపై పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు వేద పండితులచే పూజలు జరిపి ప్రారంభించారు. ఈ రథయాత్ర ఆదివారం రోజు నుండి నవంబర్ నెల 31 వ తేదీ వరకు జగిత్యాల జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామాల్లో ఉంటుందని హిందూ ధర్మజాగరణ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ సమితి జిల్లా ప్రముఖ్ వేముల రాంరెడ్డి, జిల్లా పూర్తి సమయ ప్రముఖ్ సిద్ధంశెట్టి మహేష్, హిందు వాహిని ప్రాంత సహ సంపర్క్ ప్రముఖ్ వేముల సంతోష్ జీ, విశ్వ హిందూ పరిషత్ జిల్లా సత్సంగ్ ప్రముఖ్ కాయితి గంగాధర్, రాయికల్ మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, రాయికల్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్, తుమ్మల సదాశివరెడ్డి పందిరి లక్ష్మీనారాయణ, కొడిమ్యాల రామకృష్ణ, రవి, చింత రాజేష్, ఆవుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

## జరపాలి లిపఐటీయూసీ డివిజన్ కార్యదర్శి సయీద్

మిర్యాలగూడ ,నవంబర్ 10:-( వార్త మిర్రర్) కార్మికులకు అండగా ఎర్రజెండా ఉంటుందని ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండీ.సయీద్ అన్నారు. పలువురు ఆటో డ్రైవర్లు ఆదివారం ఏఐటీయూసీలో చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు జరపాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ఉన్నప్పుడే హక్కులు సాధింపబడతాయన్నారు. కార్మికుల హక్కులను ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు బలమైన ఉద్యమాలు జరపాలన్నారు. అనంతరం ఆటో యూనియన్ నూతన కమిటీకి గౌరవ అధ్యక్షులుగా వలపట్ల వెంకన్న, అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్కే రహీం, ఎస్కే జానీ, కోశాధికారి వల్లపు దాసు టోనీ, ఉపాధ్యక్షులు ఉపేందర్, అన్వర్, కార్యవర్గ సభ్యులుగా అజీజ్, అన్వర్, నసీర్ పాష, ఉపేందర్, కృష్ణ, కనకయ్య, శ్యాంసుందర్ ఎన్నుకున్నారు.

## కూల్ డ్రింక్ అనుకుని

## పురుగుల మందు తాగిన మోడల్ స్కూల్ విద్యార్థిని

### నిలకడగా ఉన్న విద్యార్థిని ఆరోగ్యం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10




యాక్సిడెంట్ గా పురుగుల మందు తాగిన రాయికల్ మోడల్ స్కూల్ లోని విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డిప్యూటీ డి యం హెచ్ ఓ డా. ఎన్.శ్రీనివాస్ తెలిపారు. రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్లో చదువుతున్న అమూల్య అనే విద్యార్థి హాస్టల్లో వేరొక విద్యార్థి తీసుకు వచ్చిన, పురుగుల మందు కలిపిన కూల్ డ్రింక్ అనుకోకుండా తాగడం జరిగింది. అది గమనించిన, అది తీసుకు వచ్చిన విద్యార్థి, తాగువద్దని వారించడం జరిగింది. ఆలోపు గానే, కొంత నోట్లోకి వెళ్ళడం జరిగింది. విషయం గ్రహించిన పాఠశాల వార్డెన్ వెంటనే ఆ అమ్మాయిని రాయికల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించడం జరిగింది. తర్వాత ఆ అమ్మాయి తల్లితండ్రులు ఆ రాయికల్ లోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించగా, ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స అందించిన అనంతరం తర్వాత జగిత్యాలలోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించడం జరిగింది., జిల్లా కలెక్టర్ ఆదేశం సారము జిల్లా డిప్యూటీ డి యం హెచ్ ఓ, డాక్టర్ శ్రీనివాస్, సందర్శించి బాలికను పరిశీలించి, పూర్తి వివరాలు కనుక్కొనడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డి యం హెచ్ ఓ, డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మాయి పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని వివరించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత:



కల్వకుర్తి,నవంబర్10 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు ను పట్టుకున్నట్టు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే తెల్లవారుజామున జీడిపల్లి శివారులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ లకు మూడు ఇసుక ట్రాక్టర్లు ఎదురు రాగా అట్టి ట్రాక్టర్లను పరిశీలించి ఎలాంటి అనుమతులు లేవని,ఎల్లికట్ట గ్రామ శివారులోని దుందుభివాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని తెలుసుకొని ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అనంతరం ఫిర్యాదు అందిన వెంటనే అట్టి ట్రాక్టర్ల పై మరియు ట్రాక్టర్ల యజమానులు,డ్రైవర్లు వీరే కావున ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగినది అని ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు.ఎంతటి వారైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకుని కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మందమర్రి నవంబర్ 10: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఆదివారం పట్టణంలోని సీఈఆర్ క్లబ్లో 2000-2021 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల సమ్మేళనం పలువురిని అలరించింది. విద్యార్థులు పాఠశాలలోని గత స్మృతులను నెమరు వేసుకున్నారు.చిన్ననాటి మధురానుభూతులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈసందర్భంగా విద్యార్థులు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన డాక్టర్ రాజా రమేష్

మందమర్రి నవంబర్ 10: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోయల్ కార్ శేఖర్ తనయుడు భరత్ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ బాధిత కుటుంబాన్ని వరామర్శించారు. ఆదివారం పట్టణ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబానికి ధైర్యాన్ని ఇస్తూ అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జంగిలి రవీందర్, టీబీజికెఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, కేంద్ర కమిటీ నాయకులు బడికెల సంపత్, సీనియర్ నాయకులు తోట శ్రీనివాస్,తిరుపతి,శివ లు పాల్గొన్నారు

# రాయికల్ పట్టణం తో పాటు అన్ని గ్రామాల్లో అభివృద్ధి కి కృషి చేస్తా

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో టియుఎఫ్ఐడిసి నిధులు 2 కోట్ల 88 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. రాయికల్ గుడేటి రెడ్డి సంఘం రాయికల్ పట్టణ, మండలానికి చెందిన 120 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 27 లక్షల 85 వేల రూపాయల విలువగల చెక్కులను,64 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా మంజూరైన 64 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ పట్టణం లో నేడు 2 కోట్ల 80 లక్షల సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయటం జరిగింది. గతంలో చేపట్టిన 2 కోట్ల90 లక్షల పనుల బిల్లుల నిధులు ముఖ్యమంత్రి కృషి తో మంజూరు అయ్యాయి. రాయికల్ పట్టణానికి 5 కోట్ల 80 లక్షలు నిధులు మంజూరు.మహిత పూర్, చెర్ల కొండాపూర్ బిటి రోడ్లు కు 1 కోటి 80 లక్షల మంజూరు చేయటం జరిగింది. అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా..రాయికల్ పట్టణం మరియు గ్రామాల్లో అభివృద్ధి కి కృషి చేస్తా. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి 500 బోనస్ ఇవ్వడం జరిగింది. రైతులను రుణ విముక్తి చేయాలని 18 వేల కోట్ల రుణ మాఫీ అమలు..సాంకేతికత కారణాలతో కొంత మంది రైతులకు రుణ మాఫీ కాలేదు..రైతు భరోసా కూడా త్వరలోనే విడుదల. రాష్ట్రంలో విద్య, వైద్యానికి పెద్ద పీట...జిల్లా కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల మంజూరు అయింది. 240 డిగ్రీ సీట్లు అందుబాటులో



ఉన్నాయి. ఇటిక్యాల గ్రామానికి పల్లె దవాఖాన కూడా మంజూరు అయింది. మండలం లో ఎస్టీ తండా లకు నిధులు మంజూరు చేయటం జరిగింది అని అన్నారు. నన్ను గెలిపించిన ప్రజలకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ప్యాక్స్ ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ లు మహేందర్, శ్రీధర్ రెడ్డి, అన్వారి భేగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రావు, తహసీల్దార్ ఖయ్యూమ్, నాయకులు కోల శ్రీనివాస్, గన్నె రాజీ రెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, మహేంద్ర బాబు, తిరుపతి గౌడ్, అనుపురం శ్రీనివాస్ గౌడ్, నాయకులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం మద్దతు కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

### యాద్గార్‌పల్లి, వేములపల్లి మిల్లుల వద్ద రైతుల ధర్నాలు

### ఒకేరోజు 3వేలకు పైగా తరలివచ్చిన ధాన్యం ట్రాక్టర్లు

మిర్యాలగూడ, నవంబర్ 10:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లుల వద్దకు ఒక్కసారిగా తరలివచ్చిన ధాన్యం లోడ్లతో ట్రాక్టర్లు రోడ్ల వెంట బారులు తీరాయి. ఆదివారం ఒక్కరోజే మిర్యాలగూడ రైస్ మిల్లులకు సుమారు 8వేల ట్రాక్టర్లకు పైగా ధాన్యం తరలివచ్చింది. దీంతో కొనుగోలు ప్రక్రియ మందగించింది. కోదాడ రోడ్డు వైపు యాద్గార్‌పల్లి మిల్లుల్లో ఉదయం పూట సైలోలు నిండిపోవడంతో ఉదయం 11గంటల వరకు ధాన్యం కొనుగోలు నిలిపివేశారు. దీంతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ రోడ్లపైనే ట్రాక్టర్లను నిలిపి రాస్తారోకో చేశారు. కాగా నల్లగొండ రోడ్డులో వేములపల్లి మండలం పరిధిలోని మిల్లుల వద్ద ట్రాక్టర్లు భారీగా తరలివచ్చాయి. రోడ్డుపై ఒక ట్రాక్టర్ ప్రమాదానికి గురై రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో సుమారు 2గంటల పాటు ట్రాక్టర్ల రాకపోకలకు అంతరాయం కలిగాయి. మరోవైపు ధాన్యాన్ని రైతులు మద్దతు ధరకు కొనుగోలు చేయాలంటూ రాస్తారోకో చేశారు. రోడ్డుపై ప్రమాదానికి గురైన ట్రాక్టర్‌ను అద్దంకి-నార్కట్‌పల్లి రహదారి అధికారులు తొలగించడంతో పలు మిల్లుల వద్ద ధాన్యం కొనుగోలు చేపట్టారు. మహీంద్ర చింట్లు, చింట్లు రకాలైన సన్నరకం ధాన్యానికి రూ.2,150 నుంచి రూ.2,250 వరకు ధరలు వేస్తున్నారని రైతులు యాద్గార్‌పల్లి మిల్లుల వద్ద, వేములపల్లి పరిధిలోని మిల్లుల వద్ద ధర్నా చేశారు.అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే చెప్పినా దక్కని మద్దతు ధరరైతుల ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలంటూ శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో మిర్యాలగూడ రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌లు సుదీర్ఘంగా 3గంటల పాటు మద్దతు ధర అందించాలంటూ సమీక్ష నిర్వహించారు. సన్నరకం ధాన్యానికి రూ.2,320 నుంచిరూ.2,400 వరకు కొనుగోలు చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు వారు చెప్పిన దానికి అంగీకరించారు. ఆదివారం మిల్లుల వద్ద భారీగా ట్రాక్టర్లు బారులు తీరడంతో ఆచరణలో మాత్రం పచ్చిగింజ అంటూ, తేమ శాతం అధికంగా ఉందని, ధాన్యం రంగు మారిందని పలు రకాల సాకులతో రూ.2,150 నుంచి రూ.2,350 వరకు కొనుగోలు చేశారు. కాగా ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ చెప్పినా కూడా రూ.2,300లోపు ధరకు ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశారని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మిల్లర్లు గంటల వ్యవధిలోనే దోచుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## తార్నాకలో నూతనంగా డి 6 ఛానల్ ను లాంఛనంగా ప్రారంభించిన ఎంపీ విల్సన్

### దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ జాక్ ను

### ప్రారంభించిన ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 10 ... ఓయూ ప్రొ. గాలి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డి6 ఛానల్ ను రాజ్యసభ సభ్యులు పీ విల్సన్, డి జాక్ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ తో కలిసి ఆదివారం తార్నాక లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పరిపాలన విభజన జరిగి ప్రజలు సమగ్రంగా అభివృద్ధి చెందే దిశగా రాష్ట్ర విభజన గాని న్యాయవ్యవస్థ శాసన వ్యవస్థ విభజన కానీ జరిగినప్పుడే దేశంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి చెందాయన్నారు. అందుకే దక్షిణ భారతదేశముకు భారత రాజ్యాంగ పితా బాబా సాహెబ్ అంబేద్కర్ 1955 లోని హైదరాబాద్ ను దేశ రెండో రాజధానిగా చేయాలని, సుప్రీంకోర్టు బెంచ్ ని దక్షిణాదిలో ఏర్పాటు చేయడమే కాకుండా భారత దేశంలోని మిగతా నాలుగు ప్రాంతాల్లో సుప్రీంకోర్టు బెంచ్ లు ఏర్పాటు చేయాలని ఆనాడే చెప్పడం జరిగిందన్నారు. సత్వర న్యాయము, సమన్యాయము అన్ని ప్రాంతాలకు రావాలంటే దేశంలో న్యాయ వ్యవస్థ తో పాటు పార్లమెంటు దక్షిణాదిలో ఏర్పాటు చేయాలని దక్షిణాది అభివృద్ధి మండలి ఐటీ కారిడార్ దక్షణాధికి ప్రత్యేక రిక్రూట్మెంట్ బోర్డ్ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా తెలంగాణ కర్ణాటక కేరళకు ప్రత్యేక ప్యాకేజీ కావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కావేరి కృష్ణ గోదావరి జిల్లా వివాదాల పరిష్కారం ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం లోని అంశాలని తక్షణమే కేంద్ర ప్రభుత్వం పరిష్కరించి దక్షిణాది రాష్ట్రాలకు




న్యాయం చేయాలని డీఎంకే ఎంపీ రాజ్యసభ సభ్యులు పీ విల్సన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి 6 ఎండి, డీ జాక్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ పరిపాలన విభజన జరగాలని డిమాండ్ చేశారు దగా పడుతున్న దక్షిణాదిని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డి..జాక్ మేధావుల విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం పవన్, సిహెచ్ పవన్ కుమార్ డి...జాక్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సుంకే సంపత్ డి..6 చీఫ్ రిపోర్టర్ సిహెచ్ శ్యాంసుందర్ తమిళనాడు కర్ణాటక కేరళ ఆంధ్రప్రదేశ్ డీ....జాక్ ప్రతినిధులు పాల్గొన్నారు.



### రాయికల్ చికెన్ సెంటర్లలో మున్సిపల్ కమీషనర్ ఆకస్మిక తనిఖీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 10జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చికెన్ సెంటర్లలో మున్సిపల్ కమీషనర్ ఏ. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించనైనది.. పరిశుభ్రత పాటించని, నిల్వ ఉంచిన చికెన్ అమ్ముతున్న పలు చికెన్ సెంటర్లకు జరిమానా విధించడం జరిగింది. మరియు అన్ని చికెన్ సెంటర్ల యజమానులకు పరిశుభ్రత పాటించాలని, ఎలాంటి నిల్వ ఉంచిన చికెన్ అమ్మరాదని, ప్రజారోగ్యం పట్ల బాధ్యత వహించాలని తెలుపుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో కమీషనర్ జగదీశ్వర్ గౌడ్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



### రొడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన మాల సంఘం నాయకులు

మందమర్రి నవంబర్ 10: వార్త మిర్రర్ ప్రతినిధి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈద లింగయ్యను జాతీయ మాల మహానాడు నాయకులు పరామర్శించారు.ఆదివారం పొన్నారం గ్రామంలోని బాధితునీ ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదం వివరాలను బాధితుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ బాధితుడు లింగయ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అధైర్య పడవద్దని కుల సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాగా పరామర్శించిన వారిలో జాతీయ మాల మహానాడు చెన్నూర్ నియోజకవర్గం ఇన్చార్జి పల్లె నర్సింహులు, పట్టణ నాయకులు పాత వీరాస్వామి లు ఉన్నారు.

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వే

## 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు

### సాగు, విద్య - వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత: కె ఎల్ ఆర్

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ).. నవంబర్ 10 ==



నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు 26 రోజుల పాటు ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం, అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజయవంతంగా ఏడాది పాలన పూర్తి కావొస్తున్నందున విజయోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలనలో లిమహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 50 వేల ఉద్యోగాల భర్తీ, రూ.18వేల కోట్ల రైతు రుణాలు మాఫీ, ఆడపడుచులకు రూ. 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని కె ఎల్ ఆర్ తెలిపారు. డిసెంబర్ 9న హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఈ 26 రోజుల పాటు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్నగారు సూచించారు. ఆరు గ్యారెంటీలతో పాటు సాగునీటి ప్రాజెక్టులు, పౌరసరఫరాలు, విద్య - వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుందని కులగణన సమగ్ర సర్వేతో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉప కులాలకు సమ న్యాయం జరుగుతుందని కేఎల్ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

### మలేషియా తెలంగాణ అసోసియేషన్ శతాబ్ది వేడుకలో పాల్గొన్న

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి వార్త మిర్రర్ ప్రతినిధి(ఏలే భాస్కర్)..



మలేషియా లోని కౌలలంపూర్ మలేషియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది వేడుకలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, గుజ్జ యుగెందర్ రావు, చింతల వెంకటేశ్వర్ రెడ్డి గార్లతో కలసి హాజరైన మదర్ డైరీ డైరెక్టర్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రచ్చ లక్ష్మి నరసింహ రెడ్డి మలేషియా తెలంగాణ అసోసియేషన్ వారు మలేషియా ప్రధాన మంత్రి సలహాదారుడు ఆధ్వర్యంలో హాజరయ్యారు.



## ప్రతి పేదవారికి పథకాలు అందాలనేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యం..చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 10 ==

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ లో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...కులగణన సమగ్ర సర్వేతో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉప కులాలకు సమ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకునేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. పథకాలు ప్రతి పేదవారికి అందాలనేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి.సరస్వతి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, లిక్కి మమత కృష్ణ రెడ్డి, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటేషన్ ఇన్సిపెక్టర్ యాదగిరి, నాయకులు గట్టు బాలకృష్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## యాదాద్రి భువనగిరి జిల్లా మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో

### ఎమ్మెల్యే మందుల సామెల్ ను సన్మానించిన బిఆర్ఎస్ నేత జనగాం పాండు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు మరియు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గార్లను బిఆర్ఎస్ భువనగిరి మండలం పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో,బిఆర్ఎస్ భువనగిరి మండలం యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు మధు,సూర్పంగ సుభాష్, కంచనపల్లి నర్సింగరావు,ఇటుకల భాను, మాదిగ ఆత్మీయులు సోదరులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

**-రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఆలయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి -**

**-ఆలయాలను రక్షించుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉంది - శ్రీరాములు అందెల**

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 10 ==

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ కృష్ణ హోమ్స్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ మరియు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బి జె పి లిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై దేవి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్క హిందూ ఆలయాలలో మరియు పరిసర ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వరుసగా హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు అలాగే కాలనీ వాసులందరికీ నూతన ఆలయాన్ని నిర్మించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ , కాలనీ అధ్యక్షులు నరేందర్ ఉపాధ్యక్షులు వెంకటేష్, బిజెపి, బిజెవైఎం నాయకులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

వార్త మిర్రర్ మేడిపల్లి నవంబర్ 10:

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని పోరుమళ్ళ గ్రామంలో అర్హులైన వారికి కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం రోజున మేడిపల్లి మండల మాజీ ఎంపీపీ దొనగంటి ఉమాదేవి- రాజ రత్నాకర్ రావు ఆధ్వర్యంలో అర్హులైన వారికి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సల్లూరి నారాయణ గౌడ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఏలేటి తిరుపతిరెడ్డి, టిఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, టిఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు తాండ్ర మధు, గడ్డం జలంధర్, ఐలవేణి సాయి కుమార్,చిట్యాల రాజేందర్,నల్ల మధు, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

### ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా ఉండాలి

### దేవరకొండ ఆర్డీఓ రమణా రెడ్డి

దేవరకొండ నవంబర్ 10 వార్త మిర్రర్ ::సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని దేవరకొండ ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి ఆదివారం నాడు దేవరకొండ డివిజన్ లో ఆర్డీవో రమణారెడ్డి, దేవరకొండ తాసిల్దార్ సంతోష్ కిరణ్ పురోగతిని సమక్షించారు. ఈ సందర్భంలో భాగంగా సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పర్యవేక్షించి మొదటి రోజు కాబట్టి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటార్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని, ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. శనివారం మొదటి రోజు కాబట్టి ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని అన్నారు. దాదాపు 57 కు పైగా అంశాలలో వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎమ్యూనరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకుకు ఒక ప్రత్యేక ఎన్యుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని కోరారు. అన్ని



స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా ప్రాబ్లం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సర్వేవలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుద్ది కాబట్టి ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## కైట్స్ లో వార్షికోత్సవ మరియు ఫ్రెషర్స్ డే వేడుకులు ఘనంగా జరిగాయి

విశాఖపట్నం వార్త మిర్రర్ కైట్స్ నందు జరిగిన వార్షికోత్సవ మరియు ఫ్రెషర్స్ డే వేడుకులు లో ముఖ్య అతిధి గా యలమంచిలి ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయకుమార్ , పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు మంచిగా చదివి వారి తల్లి దండ్రులు కు మంచి గుర్తింపు ను తీసుకురావాలి అని జీవితం లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని మన అచ్చుతాపురం లో చాలా పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ ఉన్నాయి అని వాటి లో ఉన్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చికొవాలని తెలియజేసారు కైట్స్ లో చదివి జిల్లా స్థాయి లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లి దండ్రులు ను అభినందించారు కాలేజ్ తరుపున మేనేజ్మెంటు వారు అందించిన పది వేల రూపాయిలు చెక్కు లు ను విద్యార్థులు తల్లి దండ్రులు కు అందించి జిల్లా స్థాయి లో మంచి రిజల్ట్ రావడానికి కారణమైన కైట్స్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి ను మరియు అధ్యాపకులు ను అభినందించారు ఈ కార్యక్రమం లో అచ్చుతాపురం ప్రెసిడెంట్ కూండ్రపు విమల వెంకునాయుడు ,ఎంపీటీసీ ద్వారపురెడ్డి బాబ్జి గారు ,రామన్నపాలెం సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు గారు ,అచ్చుతాపురం మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు గారు కైట్స్ కరెస్పాండెంట్ రెడ్డి చిరంజీవి గారు కైట్స్ డైరెక్టర్ మరియు కైట్స్ స్కూల్ కరెస్పాండెంట్ రెడ్డి గణేష్ ,డైరెక్టర్స్ విల్లూరి ప్రసాద్ ,అడిగర్ల శంకరరావు కైట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రెడ్డి ప్రసన్న పాల్గొన్నారు




## సీసీఐ ప్రైవేటు పత్తి కొనుగోలు నిరవధికంగా నిలిపివేత

దేవరకొండ నవంబర్ 10 వార్త మిర్రర్ :

సిసిఐ ఎల్1 ఎల్ 2 ఎల్ 3 పేర్లతో కఠిన నిబంధనలు అమల్లోకి తీసుకువస్తూ పత్తి రైతులను వార అమ్ముకునే ఖరీదు ధరకు కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడంతో ఈనెల 11వ తేదీ నుండి సిసిఐ ప్రైవేటు పత్తి కొనుగోలను నిరవధికంగా వేస్తున్నామని తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్ తెలియజేశారు. ఈ విషయమై దేవరకొండ డివిజన్ పరిధిలోని కాటన్ జిన్నింగ్ ప్రెస్సింగ్ ఇండస్ట్రీస్ యజమానులు సహకరించాలని దేవరకొండ డివిజన్ పరిధిలోని రైతులందరూ సహకరించాలని వారు రైతులను కోరారు. ఈనెల 11వ తేదీ నుండి సీసీఐ పత్తి కొనుగోలను నిలుపు వేస్తున్నందున రైతులు తమ పత్తి వాహనాలను మిల్లు వద్ద రాకుండా వచ్చి ఇబ్బంది పడకుండా ముందస్తు సమాచారం ఇస్తున్నట్లు తెలంగాణ కాటన్ అసోసియేషన్ వారు రైతులకు సూచించారు.



## చందంపేటలో మైనర్ బాలికపై అత్యాచారం

చందంపేట నవంబర్ 10 వార్త మిర్రర్ ::మహిళలపై రోజురోజుకూ అరాచకాలు పెరిగిపోతున్నాయి. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ఆడపిల్ల అయితే చాలనుకుని కొందరు మృగాళ్లలా లైంగిక దాడికి పాల్పడుతున్నారు. వావి-వరసలు మరచి అత్యాచారాలకు తెగబడుతున్నారు మరికొందరు. తమ కామవాంఛతో ఎన్నో కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్నారు ఇంకొందరు. ఆడవారు అర్ధరాత్రే కాదు పట్టపగలు ఒంటరిగా బయటకు రావాలన్నా జంకుతున్నారు. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా, ఎంత కఠినంగా శిక్షించినా, కీచకుల ఆగడాలకు మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. ఇలాంటి సంఘటనే దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలో చోటు చేసుకుంది. చందంపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చందంపేట మండలం లో ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలిక మిస్సింగ్ అయినట్లు పోలీసువారికి వారి బంధువులు ఫిర్యాదు ఇవ్వడంతో పోలీసు వారు దర్యాప్తు ముమ్మరం చేసి విచారణ చేయగా ఆ విచారణలో భాగంగా గ్రామానికి చెందిన మైనర్ బాలికపై వారి సమీప బంధువైన వరుసకు బావ అయినటువంటి తిరుపతి అనే వ్యక్తి మైనర్ బాలికపై అత్యాచారం చేయగా అత్యాచారం పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలని చందంపేట ఎస్సై సతీష్ తెలిపారు.



## పల్లవి మోడల్ స్కూల్లో క్రీడా విన్యాసాలు- ఆనందహేల

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 10... అల్వాల్ పల్లవి మోడల్ స్కూల్ లో క్రీడా దినోత్సవ వేడుకలు కళా క్రిడోత్సవ వేడుక ఆదివారం ఎంతో కోలాహలంగా నిర్వహించారు. క్రీడా విన్యాసాలను లెక్కలు, సైన్సు ఇతర విద్యాంశాలతో సంధానం చేసి విద్యార్థులు అలవోకగా విభిన్నక్రీడా విన్యాసాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మహిళ డిప్యూటి కమీషనర్ ఆఫ్ పోలీస్ శిల్పవల్లి కోగంటి ఐపీఎస్ ప్రత్యేక ఆహ్వానితులు పవర్ లిఫ్టర్ పార్వతి, ఫుట్బాల్ లీగ్ చైర్మన్ ఫల్గుణ విచ్చేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ , పల్లవి గ్రూపు ఆఫ్ స్కూల్స్ అధినేత విజనరీ ఛైర్మన్ మల్కా కొమరయ్య,యువ అధినేత మల్కా యశస్వి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సుధా ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ క్రీడలు అంటే కేవలం ఆటలే కాదు, జీవితానికిఅనుసంధానమైనటువంటి గెలుపు, ఓటమి, ధైర్యసా హసాలకు ప్రతీకలని. దీని ద్వారా శారీరిక దృఢత్వం మానసికోల్లాసం కలుగుతుందని తెలిపారు. అతిథులందరు తమ ఉపన్యాసాలతో విద్యార్థులలో స్ఫూర్తి నింపారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల జూనియర్ ప్రిన్సిపల్ విద్యాధరి పాఠశాల నివేదికను వినిపించారు. అంతర్జాతీయ సృజనాత్మక స్పీకర్లకు ( టిఈడి ఈడీ )ఇది వేదిక అయింది.విద్యార్థుల వివిధ విన్యాసాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసాయి. క్రీడా దినోత్సవ%శీ % విజయవంతం అందరికి ధన్యవాదాలు తెలియచేస్తూ జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించారు.



## నగరాదుబ్బ తండా లో అపరిశుద్ధం అధికారుల అలసత్వం

### గ్రామాలలో లోపించిన పారిశుధ్యం

### ప్రధాన రహదారిపై పెంట కుప్పలు, చెత్తాచెదారం

డిండి నవంబర్ 10 వార్త మిర్రర్ :అధికారుల అలసత్వం అధికారుల మొండివైఖరి గ్రామాలలో పారిశుధ్యం పేరుకుపోయింది అని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత కొర్ర కిషన్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిండి మండలం నగర దుబ్బ తండా నుండి కొత్త తండా గ్రామపంచాయతీకి వెళ్లే ప్రధాన రహదారిపై పేరుకుపోయిన చెత్తను పెంట కుప్పలను తొలగించాలని మండల అధికారులు ఎంపీడీఓ, ఎంపీఓ, మండల ప్రత్యేక అధికారిల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందించడం లేదు. 20 రోజుల నుండి అధికారులకు డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం చేరి రోడ్డుపై మురికి నీరంతా వస్తుందని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై నడవడానికి వీలు లేకుండా పోతుందని తండావాసులు తెలిపారు. విష జ్వరాలు ప్రబలుతుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టించుకోవడంలేదని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన నాయం జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యర్థాలు, చెత్త రోడ్డు పక్కనే పేరుకుపోయిన స్థానికులు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దోమలు వ్యాప్తి చెందడంతో రోగాల బారిన పడుతున్నామని అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఏదైనా అంటు వ్యాధి వచ్చినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి చేస్తున్నారనిరోడ్లపై చెత్తచెదారం వేసినవారిపై చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని అని ఆయన కోరారు. ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి కూడా పట్టించుకోవడంలేదని అని ఆయన విమర్శించారు.రోడ్లపై చెత్త, పెంటకుప్పలను వెంటనే తొలగించలని అపారిశుధ్యంతో పాటు డ్రెయినేజీ వ్యవస్థ కూడా అంతంతమాత్రంగానే ఉన్న వాటిని వెంటనే మెరుగుపరచాలని ఆయన కోరారు. సిబ్బందితో పూర్తి స్థాయిలో పనులు చేయించే పరిస్థితి అధికారుల్లో కనిపించడంలేదని అని ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా గ్రామాల్లో పరిస్థితి మారడంలేదని, ఆ మేరకు ఎవరూ చర్యలు తీసుకోవడంలేదని అని ఆయన అన్నారు.ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుని, డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా, రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు .



## సింగాపురం మరకత ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్

శంకర్పల్లి: నవంబర్ 10: (వార్త మిర్రర్): శంకర్పల్లి మున్సిపల్ పరిధి లోని సింగాపురం పదవ వార్డులో గల మరకత కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో రెండో వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్ కుటుంబ సమేతంగా ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణ, వార్డు ప్రజలు స్వామివారి దీవెనలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కౌన్సిలర్ కోరుకున్నారు. స్థానిక కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి విట్టలయ్య, మాజీ సర్పంచ్లు మాణిక్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.